ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
06-10-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 33 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




## ప్రత్యామ్నాయం కల్పించే బాధ్యత
# ప్రజా ప్రభుత్వందే

మూసీ పరీవాహక ప్రాంత నిరుపేదలెవరూ నిరాశ్రయులు కాబోరని, వారందరికీ ప్రత్యామ్నాయం కల్పించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రివర్ బెడ్, బఫర్ జోన్ లో ఉన్న వారందరికీ మంచి ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ఈ విషయంలో కొందరు రెచ్చగొటే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని అన్నారు. స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 95 వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. వెంకటస్వామిని స్ఫూర్తిగా తీసుకుని నిరుపేదలందరికీ ఒక మంచి జీవితాన్ని, మంచి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

## జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో
# కూటమి వైపే మొగ్గు





- నేషనల్ కాన్ఫిరెన్స్ కాంగ్రెస్ పార్టీ
- సీఎంగా ఒమర్ అబ్బుల్లా?
- నిరుద్యోగమే ప్రధాన సమస్య
- శాంతి భద్రతలు మెరుగయ్యాయా?
- ఆర్టికల్ 370 రద్దు పై స్పందన?
- జమ్మూ సీట్లు కీలకం

జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. అక్టోబర్ 8వ తేదీన ఫలితాలు వెలువడుతాయి. అక్టోబర్ 5న హరియాణా అసెంబ్లీ ఎన్నికల అనంతరం జమ్మూకశ్మీర్, హరియాణా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. జమ్మూ కశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా తొలగింపు తర్వాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మూడు విడతలలో ఈ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు అక్టోబర్ 8న వెలువడనున్నాయి.

## సీఎంపై పరువునష్టం
# దావా వేస్తా..

- అడ్డగోలుగా మాట్లాడిన మంత్రినీ వదలను
- మూసీ గబ్బంతా సీఎం, మంత్రుల నోట్లోనే
- హైడ్రాకు చట్టబద్ధత.. గెజిట్ విడుదల
- కొడంగల్‌లో రెడ్డికుంటలో రేవంత్‌రెడ్డి ఇల్లు
- సీఎంకు దమ్ముంటే.. ఆ ఇల్లు కూలగొట్టాలి: కేటీఆర్
- రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ రైతు ధర్నా



**జయభేరి, రంగారెడ్డి, అక్టోబరు5 :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిపై, రాష్ట్ర మంత్రులపై తీవ్ర విమర్శలు చేశారు. మూసీ గబ్బు అంతా ముఖ్యమంత్రి నోట్లో, మంత్రుల నోట్లోనే ఉందని, సీఎం మాటలు రోత పుట్టించేలా ఉన్నాయని అన్నారు. రేవంత్ గబ్బు మాటల విషయంలో ఇప్పటివరకు ఊరుకున్నామని, ఇక నుంచి ఊరుకునే ప్రసక్తే లేదని చెప్పారు. తర్వలోనే ముఖ్యమంత్రిపై పరువు నష్టం దావా వేస్తానని ప్రకటించారు. తనపై అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిని కూడా వదిలిపెట్టబోనని, క్షమాపణ చెప్పేదాకా సివిల్, క్రిమినల్ కేసులు వేస్తానని స్పష్టం చేశారు.
...మిగతాది 2 లో



## చాంపియన్స్
# రితిన్ ప్రణవ్, వైదేహి

- ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్




**జయభేరి, న్యూఢిల్లీ:**
ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో టాప్ సీడ్, గుజరాత్ క్రీడాకారిణి వైదేహి చౌదరి విజేతగా నిలిచింది. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన వైదేహి 63, 63తో మాయా రేవతి (తమిళ నాడు)పై విజయం సాధించింది. అదే జోరులో తొలి సెట్ కైవసం చేసుకున్న వైదేహి.. రెండో సెట్ కూడా నెగ్గి రెండోసారి జాతీయ చాంపియన్‌గా నిలిచింది. పురుషుల సింగిల్స్ ఫైనల్లో అన్‌సీడ్ ప్లేయర్ రెథిన్ ప్రణవ్ (తమిళనాడు) 64, 26, 62తో నితిన్ కుమార్ సిన్హా (రైల్వేస్)పై గెలిచి చాంపియన్‌గా అవతరించాడు. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగిన 17 ఏళ్ల రెథిన్ ప్రణవ్ వరుస విజయాలతో సత్తా చాటి విజేతగా నిలిచాడు.

# నితీశ్‌కు భారత రత్న ఇవ్వాలి!



**జయభేరి, పాట్నా, అక్టోబర్ 5:**
బీహార్ ముఖ్యమంత్రి, జేడీ(యూ) అధినేత నితీశ్ కుమార్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలంటూ పాట్నాలో శనివారం పోస్టర్లు వెలిశాయి. నితీశ్‌కుమార్ జేడీ(యూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన బీర్‌చంద్ పటేల్ మార్గ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయం ప్రవేశద్వారం సహా నగరంలో పలు చోట్ల ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. అయితే, తమ పార్టీ అధికారికంగా ఈ డిమాండ్ చేయలేదని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.



## అమ్మవారికి రూ.16.5 లక్షల
# మంగళసూత్రాలు

- కొబ్బరి బొండాలు అమ్ముకునే సామాన్యుడు దుర్గమ్మకు భారీ కానుక, రూ.16.5 లక్షల విలువైన మంగళ సూత్రాలు సమర్పణ

**జయభేరి, విజయవాడ :**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ప్రకాశం జిల్లా కొండేపికి చెందిన అంకులయ్య, రాజేశ్వరి దంపతులు అమ్మవారికి రూ.16.5 లక్షల విలువ చేసే మంగళసూత్రాలు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే బెజవాడ దుర్గమ్మను దర్శంచుకుని, తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. ఎంతోమంది భక్తులు అమ్మవారికి కానుకలు సమర్పించుకుంటున్నారు. దుర్గమ్మకు కొబ్బరి బొండాలు కొట్టుకుని జీవించే సామాన్యుడు భారీ కానుకను సమర్పించుకున్నారు. ప్రకాశం జిల్లా కొండేపికి చెందిన అంకులయ్య, రాజేశ్వరి దంపతులు
...మిగతాది 2 లో

## మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు?

- సీఎంకు బతుకమ్మ అంటే గిట్టదా.. పట్టదా?:కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 5:**
రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు? అని ఆయన శనివారం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ.2500, అవ్వ, తాతలకు నెలకు రూ. 4000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? అని ప్రభుత్వంపై కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. మూసీ సుందరీకరణ పేరిట రూ. లక్షన్నర కోట్లు లూటీకి తెరతీసిన ఘనుడు ఎవరు? అని ధ్వజమెత్తారు. ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురాట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుకోవాల్నా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.




# పీఎం కిసాన్ నిధులు విడుదల..

- క్రెడిట్ అయ్యాయో.. లేదో.

పీఎం కిసాన్ 18వ విడత నిధులు విడుదలయ్యాయి. మాహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. రైతులకు నగదు క్రెడిట్ అయ్యిందో లేదో pmkisan.gov.in లింక్‌పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం పీఎం కిసాన్ పథకం కింద 18వ విడత నిధులు విడుదల చేశారు. రూ. 20,000 కోట్లను విడుదల చేశారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా 9.4 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. మహారాష్ట్రలోని వాషిమ్‌లో
...మిగతాది 2 లో

## బెంగాల్‌లో జూనియర్ వైద్యుల నిరాహార దీక్ష

- మమత సర్కారు డిమాండ్లను పరిష్కరించనందుకే




**జయభేరి, కోల్‌కతా, అక్టోబర్ 5:**
పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు మరోసారి నిరసనను ప్రారంభించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఆరుగురు జూనియర్ డాక్టర్లు శనివారం నిరాహార దీక్షకు దిగారు. ఆర్జీ కర్ హాస్పిటల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా జూనియర్ డాక్టర్లు దాదాపు నెల రోజులు విధులు బహిష్కరించి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. వీరి డిమాండ్లు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హామీ ఇవ్వడంతో ఇటీవల ఆందోళనను విరమించి విధుల్లో చేరారు. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వానికి 24 గంటల నోటీసు ఇచ్చామని, ప్రభుత్వం స్పందించకపోవడంతోనే నిరాహార దీక్ష చేస్తున్నట్టు పశ్చిమ బెంగాల్ జూనియర్ వైద్యుల ఫ్రంట్ తెలిపింది.

మొదటిపేజీ తరువాయి

## కల్పించే బాధ్యత ప్రజా ప్రభుత్వందే..

మూసీ పక్కన మగ్గుతున్న నిరుపేదల కోసం ఈ ప్రభుత్వం బ్రహ్మాండమైన ప్రణాళికలు తీసుకొస్తోందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీనిచ్చారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నగరంలో 12 నుంచి 14 వందల ఫీట్ల లోతుల్లోకి బోరు వేస్తే తప్ప నీళ్లు పడే పరిస్థితి లేదని చెప్పారు. మూసీ కాలుష్యం కారణంగా నల్గొండ ప్రజలు విషాన్ని దిగమింగుకుని బతుకుతున్నారు. నిరుపేదలను ఆదుకోవడానికి ప్రతిపక్ష నేతల సూచనలు కూడా తీసుకోవడానికి ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆనాడు వెంకటస్వామి వేలాది మంది పేదలకు గూడు కల్పించారు. సింగరేణి మూతపడే దశకు చేరుకున్న దశలో దాన్ని కాపాడటానికి ఎంతో కృషి చేశారు. ఆ మహనీయుడు వెంకటస్వామి ఆకాంక్షించినట్టు తమ్మడిహెట్టి వద్ద ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి ఆదిలాబాద్ కు నీరందిస్తామని, అభివృద్ధిలో ఆదిలాబాద్ తో పాటు పెద్దపల్లి జిల్లాకు ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం కాకాను సమున్నతంగా గౌరవిస్తూ వారి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీలు డా. మల్లు రవి, వంశి గడ్డం, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం, ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, ప్రేమ్ సాగర్ రావు, కేఆర్ నాగరాజు, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, సీపీఐ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## అమ్మవారికి రూ.16.5 లక్షల మంగళసూత్రాలు

అమ్మవారికి రూ.16.5 లక్షల విలువ చేసే మంగళసూత్రాలు సమర్పించారు. తన సంపాదనలో ప్రతీరోజు కొంత దాచి అమ్మవారికి మంగళసూత్రాలుగా సమర్పించినట్లు ఆ భక్తుడు తెలిపారు. భక్తులకు కొంగు బంగారంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన జగజ్జననికి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు కానుకలు సమర్పిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మవారికి కానుకలు సమర్పిస్తే ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. గుంటూరుకు చెందిన చేబ్రోలు వుల్లయ్య అనే భక్తుడు వెండితో తయారు చేయబడిన నెమలిని శనివారం దుర్గమ్మకు సమర్పించుకున్నారు. ఈ బహుమతిని అందజేసిన దాతలకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.ఎస్. రామారావు శేష వస్త్రంతో పాటు, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఇంద్రకీలాద్రి వెలసిన కనకదుర్గా అమ్మవారికి బంగారం, వజ్రాలతో తయారుచేసిన రూ.2.5 కోట్ల విలువైన కిరీటాన్ని ఓ భక్తుడు సమర్పించారు. ముంబయికు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సౌరబ్ గౌర్ అమ్మవారికి ఈ కిరీటం బహూకరించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మూడో రోజైన శనివారం జగన్మాత అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శనివారం వేకువనే భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో దర్శనానికి తరలివచ్చారు. అన్నపూర్ణేశ్వరి మాతను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు తరలివచ్చారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, దేవదాయ శాఖ, పోలీస్, రెవెన్యూ, నగరపాలక సంస్థ ఏర్పాట్లు చేశాయి. క్యూలైన్లలో భక్తుల అవసరాలను గుర్తించి ప్రతి భక్తుడికి సంతృప్తికర దర్శన భాగ్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## సీఎంపై పరువునష్టం దావా వేస్తా..

శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూరులో నిర్వహించిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫాంహౌస్‌లు ఉన్నాయంటున్నారని, అవి ఎక్కడున్నాయో సీఎం చెబితే తామే కూలగొడతామని అన్నారు. ''రేవంత్‌రెడ్డీ నీ కళ్లు చల్లబడతాయనుకుంటే మావి కూలగొట్టి అక్కడికే ఆపెయ్. పేదవాళ్ల జోలికి మాత్రం వెళ్లకు'' అని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏళ్ల క్రితం ఇల్లు కట్టుకున్నవారిని ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నారని మండిపడ్డారు.

**రెడ్డికుంటలో రేవంత్ ఇల్లు..**

కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి సొంత ఇల్లు రెడ్డికుంటలో ఉందని, ఆయన అన్న తిరుపతిరెడ్డి ఇల్లు దుర్గం చెరువులో ఎఫ్‌టీఎల్‌లో ఉందని కేటీఆర్ ఆరోపించారు. దమ్ముంటే ముందు వాటిని కూలగొట్టి.. తర్వాత పేదోళ్ల వద్దకు రావాలన్నారు. చారాణా రుణమాఫీ చేసి మొత్తం మాఫీ చేశామని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఫార్మాసిటీ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 14 వేల ఎకరాలు సేకరించామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఊరూరా తిరిగి తాము అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దుచేసి భూములను తిరిగి రైతులకు ఇస్తామన్నారని గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని ఆరోపించారు. ఫార్మాసిటీ పేరును మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టారని అన్నారు. వాస్తవానికి అది ఫోర్త్‌సిటీ కాదని, రేవంత్‌రెడ్డి ఫోర్ బ్రదర్స్ సిటీ అని వ్యాఖ్యానించారు. వాళ్లు రైతులను బెదిరించి అసైన్డ్ భూములను కూడా లాక్కుంటున్నారని ఆరోపించారు. ఫోర్త్ సిటీ పేరుతో చేస్తున్న డ్రామాలపై రైతులు కోర్టులో కేసులు వేయాలని, అందుకు ఒక్కపైసా కూడా ఖర్చు కాకుండా బీఆర్ఎస్ లీగల్ సెల్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**రియల్ ఎస్టేట్ బ్రోకర్‌ల సీఎం..**

రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ''ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. కోమటిరెడ్డి నియోజకవర్గంలో కమీషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు'' అని ధ్వజమెత్తారు. రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కల్యాణ లక్ష్మికి పైసల్లేవటగానీ.. మూసీలో పోసేందుకు మాత్రం రూ.లక్షా 50 వేల కోట్లు ఉన్నాయట అని విమర్శించారు. అందులో రూ.25 నుంచి 35 వేల కోట్లు నొక్కేసి.. ఢిల్లీకి పంపాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని ఆరోపించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తన ముగ్గురు కొడుకులకు ఫాంహౌస్‌లు ఎక్కడున్నాయో సీఎం వెతికిపెట్టాలన్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల..

పర్యటించిన సందర్భంగా.. ప్రధాని మోదీ పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. 18వ విడత నిధుల విడుదలతో పీఎం కిసాన్ కింద రైతులకు విడుదల చేసిన మొత్తం నిధులు రూ.3.45 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2019లో పీఎం కిసాన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. భూమి కలిగి ఉన్న రైతులకు మూడు సమాన వాయిదాల్లో సంవత్సరానికి రూ. 6 వేలు కేంద్రం సాయం అందిస్తుంది. రైతులకు ఈ నిధులు పెట్టుబడి కోసం ఉపయోగపడతాయని ప్రధాని మోదీ చెప్పారు.

**స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి..**

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన లబ్ధిదారులు చాలా సులభంగా స్టేటస్ చెక్ చేసుకోవచ్చు. పీఎం కిసాన్ యోజన అధికారిక వెబ్‌సైట్ pmkisan.gov.in ను ఓపెన్ చేయాలి. ఫార్మర్స్ కార్నర్ విభాగానికి వెళ్లి క్లిక్ చేయాలి. బెనిఫిషియరీ స్టేటస్ లింక్‌పై క్లిక్ చేయాలి. మీ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా నంబర్ లేదా మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. చెల్లింపు స్టేటస్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.

**ఎవరికి ప్రయోజనం..**

పీఎం కిసాన్ పథకం భారతదేశంలోని చిన్న, సన్నకారు రైతులకు మద్దతుగా ఉంటుంది. 2 హెక్టార్ల వరకు భూమి ఉన్న రైతులు ఈ పథకం పొందడానికి అర్హులు. సకాలంలో సాయం అందించడానికి నిధులను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేస్తారు.

**లబ్ధిదారుల జాబితాను ఇలా చూడొచ్చు..**

రైతులు తాము లబ్ధిదారుల జాబితాలో ఉన్నారో లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. లబ్ధిదారుల జాబితా పేజీకి నావిగేట్ అవ్వాలి.

మీ రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం వివరాలను నమోదు చేయాలి.

'గెట్ రిపోర్ట్'పై క్లిక్ చేస్తే.. అప్పుడు లబ్ధిదారుల జాబితా ఓపెన్ అవుతుంది. దాంట్లో మీ పేరు ఉందో.. లేదో చూసుకోవచ్చు.

# జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి వైపే మొగ్గు

జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. అక్టోబర్ 8వ తేదీన ఫలితాలు వెలువడుతాయి. అక్టోబర్ 5న హరియాణా అసెంబ్లీ ఎన్నికల అనంతరం జమ్ముకశ్మీర్, హరియాణా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. పీపుల్స్ పల్స్ సర్వేలో జమ్ముకశ్మీర్లో ఎన్సీ కాంగ్రెస్ కూటమి వైపే మొగ్గు కనిపిస్తోందని తేలింది.



జయభేరి, హైదరాబాద్ :

జమ్మూ కశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా తొలగింపు తర్వాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మూడు విడతలలో ఈ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు అక్టోబర్ 8న వెలువడనున్నాయి. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలపై పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ సర్వే నిర్వహించింది. క్షేత్రస్థాయిలో పర్యటించిన సంస్థ బృందం ఎన్నికల ఫలితాలపైనే కాకుండా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై కూడా రాష్ట్ర ప్రజల అభిప్రాయాలని సేకరించింది.

**నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ పార్టీ**

సర్వే అంచనాల ప్రకారం ఈ ఎన్నికల్లో ఏ పార్టీ కూడా సొంతంగా మ్యాజిక్ ఫిగర్ 46 స్థానాలు పొందే అవకాశాలు లేవు. అయితే జమ్మూ కశ్మీర్ లో కలిసి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ పార్టీలకు వచ్చే సీట్లతో ఆ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్లోని మొత్తం 90 సీట్లకు గానూ, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జేకేఎన్సీకాంగ్రెస్ కూటమి 46, 50 స్థానాలు, బీజేపీ 23, 27 స్థానాలు, జేకేపీడీపీ 7, 11 స్థానాలు, ఏఐపీ 01, ఇతరులు 45 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తేలింది. జేకేఎన్సీకాంగ్రెస్ కూటమిలో జమ్మూ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ 33, 35, కాంగ్రెస్ 13, 15 స్థానాలు గెలవవచ్చు. జేకేఎన్సీ 29 శాతం, కాంగ్రెస్ 14 శాతం, బీజేపీ 24 శాతం, జేకేపీడీపీ 16 శాతం, ఏఐపీ 5 శాతం, ఇతరులు 12 శాతం ఓట్లు పొందవచ్చని సర్వేలో తేలింది. కలిసి పోటీ చేసిన జేకేఎన్సీకాంగ్రెస్ కూటమికి 43 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ మార్జిన్ ఉండే అవకాశాలున్నాయి.

**సీఎంగా ఒమర్ అబ్దుల్లా?**

జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఎవరికి ప్రాధాన్యతిస్తారని సర్వేలో కోరగా జేకేఎన్సీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు సుమారు 28 శాతం మంది మద్దతిచ్చారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వెలబుచ్చారు. ఒమర్ అబ్దుల్లా తండ్రి, రాష్ట్ర సీనియర్ నేత, మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాకు సుమారు 2 శాతం మందే మద్దతిచ్చారు. జేకేపీడీపీ అధినేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి 8%, ఏఐపీ అధినేత లోక్ సభ సభ్యుడు ఇంజినీర్ రషీద్ కు 8 శాతం ఓటర్లు మద్దతు తెలిపారు.

**పొత్తుతో అడ్వాంటేజ్**

కాంగ్రెస్‌జేకేఎన్సీ మధ్య పొత్తు ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దాదాపు 46 శాతం మంది కాంగ్రెస్‌జేకేఎన్సి కూటమి తమ ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుందని విశ్వసించారు. హిందువుల ఏకీకరణతో ప్రయోజనం పొందాలని చూసిన బీజేపీకి జమ్మూ ప్రాంతంలో లబ్ది చేకూరింది. జమ్మూలో కాంగ్రెస్ పేవలమైన ప్రచారం కూడా బీజేపీకి కలిసివచ్చింది. అధిక ప్రచారంతో నిత్యం వార్తల్లో ఉన్న అవామీ ఇత్తేహాద్ పార్టీ (ఏఐపీ) ఒక్క సీటుకే పరిమితం కావచ్చు. పీపుల్స్ కాన్ఫరెన్స్, అప్నీ పార్టీ వంటి చిన్న పార్టీలను కలుపుకొని మొత్తంమీదా ఇతరులకు దాదాపు 4 నుండి 5 సీట్లు రావచ్చని సర్వేలో తేలింది.

**నిరుద్యోగమే ప్రధాన సమస్య**

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉందని సర్వేలో వెల్లడైంది. ఉపాధి కల్పన, ఆర్థికాభివృద్ధి పరంగా ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న సవాళ్లను ఓటర్లు ఎత్తిచూపారు. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు విద్యుత్ చార్జీల పెరుగుదల, ఆశించిన అభివృద్ధి లేకపోవడం ఎన్నికల్లో కీలకాంశాలుగా మారాయి. అభివృద్ధిలో కొంత మెరుగ్గా ఉందని 30 శాతం మంది అభిప్రాయపడినా, 40 శాతం కంటే ఎక్కువ మంది గత 56 సంవత్సరాల లో అభివృద్ధికి సంబంధించి ఎటువంటి మార్పు కనిపించలేదని చెప్పారు. 22 శాతం మంది అభివృద్ధి మరింత దిగజారిందన్నారు.

**శాంతి భద్రతలు మెరుగయ్యాయా?**

ఇటీవల శాంతిభద్రతలు గణనీయంగా మెరుగుపడ్డాయని 30 శాతం మంది చెప్పగా, మిగతావారు పెదవి విరిచారు. జమ్మూ కశ్మీర్ పురోగతిపై కేంద్ర ప్రభుత్వం పలు హామీలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో భద్రతకు సంబంధించి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కనిపించింది. మౌలిక సదుపాయల కల్పన, ఆరోగ్య పరిరక్షణ, విద్యాపరంగా అభివృద్ధిపై ప్రజల్లో ఆందోళన కనిపించింది.

**ఆర్టికల్ 370 రద్దు పై స్పందన?**

నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019 ఆగస్టులో జమ్మూ కశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 ని రద్దు చేయడం, రాష్ట్ర హోదాను తొలగించి లడఖ్ ను వేరు చేస్తూ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించడంపై అత్యధిక ప్రజలు ఆగ్రహంగా ఉన్నట్టు సర్వేలో స్పష్టమైంది. రాష్ట్ర హోదాను తిరిగి కల్పించాలని 67 శాతం మంది గట్టిగా కోరారు.

**జమ్మూ సీట్లు కీలకం**

జమ్మూ కశ్మీర్ లో 2014 తర్వాత దాదాపు దశాబ్ద కాలం అనంతరం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడతో రాజకీయంగా అనేక ఆసక్తికరమైన అంశాలున్నాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో బీజేపీ, జేకేపీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిరది. అనేక రాజకీయ పరిణామాల మధ్య ఈ సంకీర్ణ ప్రభుత్వం 2018లో రద్దయ్యింది. 2022లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అసెంబ్లీ స్థానాల సంఖ్య 83 నుండి 90 పెరగడంతో రాజకీయంగా ఇది కీలకంగా మారింది. బీజేపీ ఆశలు పెట్టుకున్న జమ్మూ ప్రాంతంలో సీట్లు 37 నుండి 43కు పెరగగా, కశ్మీర్ లోయలో సీట్లు 46 నుండి 47కు పెరిగాయి.

**పీపుల్స్ పల్స్ సర్వే**

పీపుల్స్ పల్స్, డిజిటల్ వార్త సంస్థ సౌత్ ఫస్ట్ సంస్థలు సంయుక్తంగా జమ్మూ కశ్మీర్ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు పీపీఎస్ విధానంలో 25 నియోజకవర్గాలను ఎంపిక చేసుకొని సర్వే సర్వేహించాయి. శాస్త్రీయమైన పద్ధతిలో ప్రతి అసెంబ్లీ సెగ్మంట్ నుండి నాలుగు పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఎలక్టోరల్ రోల్స్ నుండి అన్ని ప్రాంతాల్లో కులం, మతం, వయస్సు, పురుషులు, మహిళలు సరిసమాన నిష్పత్తిలో ఉండేలా ఎంపిక చేసుకొని మొత్తం 2016 సాంపిల్స్ ను సర్వే కోసం సేకరించడం జరిగింది. సర్వే కోసం తయారు చేసిన నిర్మాణాత్మకమైన ప్రశ్నాపత్రంతో సంస్థ తరపున రీసెర్చ్ స్కాలర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు క్షేత్రస్థాయిలో ఓటర్లను ముఖాముఖిగా కలుసుకొని వారి అభిప్రాయాలను సేకరించారు. జమ్మూ కశ్మీర్ ఎన్నికల సర్వే నివేదికను పీపుల్స్ పల్స్ డైరెక్టర్ ఆర్. దిలీప్ రెడ్డి నేతృత్వంలో పీపుల్స్ పల్స్ సీనియర్ పరిశోధకులు జి.మురళీకృష్ణ, ఐ.వి.మురళీకృష్ణశర్మ రూపొందించారు.

## హర్యానాలో కాంగ్రెస్‌కే స్వల్ప ఆధిక్యత..

హర్యానాలో కాంగ్రెస్‌కే స్వల్ప ఆధిక్యత.. పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడి ఇక హర్యానా హాట్ కేకే! అసెంబ్లీ పోటీ రసవత్తరంగా మారనుంది. అధికారం తిరిగి నిలబెట్టుకోవాలనుకుంటున్న బీజేపీకి పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకత రూపంలో ఎదురుగాలి కొడుతోంది. దాన్ని సొమ్ము చేసుకొని హర్యానాలో మళ్లీ పాగా వేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలో 'ఇండియా కూటమి' పొందిన ప్రజామద్దతును నిలబెట్టుకుంటే, అధికార మార్పిడి సునాయాసంగానే జరుగొచ్చు. కానీ, కూటమి భాగస్వాములైన కాంగ్రెస్ ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్)లు ఈసారి విడిగా పోటీ చేస్తుండటం వల్ల బీజేపీ రొట్టె విరిగి నేతిలో పడుతుందా? అన్నది ఓ సందేహమే. నవంబరు తొలివారానికి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావాలి కనుక అక్టోబరులోనో, అంతకు ముందో ఎన్నికలు జరుగుతాయి. గత రెండు ఎన్నికల్లో మొత్తం పది లోక్ సభ స్థానాలు గెలిచిన బీజేపీని దెబ్బకొట్టి, నిన్నటి సార్వత్రిక ఎన్నికల్లో సగం, అంటే అయిదు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. పొత్తుల్లో ఒకచోట పోటీచేసిన ఆప్ మద్దతు మిగతా రాష్ట్రమంతటా కాంగ్రెస్ కు కలిసొచ్చింది. అసెంబ్లీ మొత్తం 90 స్థానాల్లో విడిగా పోటీ చేస్తానంటున్న ఆప్‌కు సొంతంగా సీట్లు గెలిచేంత బలం కనిపించడంలేదు. కాంగ్రెస్ నిన్నటి ఊపు రేపటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగేనా? ఇప్పటికైతే 'పబ్లిక్ మూడ్' కాంగ్రెస్ పక్షంలోనే ఉంది. దేశ రాజధాని ఢిల్లీకి ఆనుకొని ఉన్న హిందీ రాష్ట్రం కావడంతో అందరి చూపులూ ఇప్పుడు ఇటే కేంద్రీకృతం అవుతున్నాయి. రైతులు సానుకూలంగా ఉండటం, దళిత జాట్ సామాజిక వర్గాల్లో మద్దతు పెరగటం కాంగ్రెస్‌కు అనుకూలిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత గమనించదగ్గ స్థాయిలోనే కనిపిస్తోంది. స్థానికాంశాలే ఎన్నికల్లో ప్రజా ఎజెండా అయ్యే అవకాశం ఉన్నందున, లోక్‌సభ ఎన్నికల నాటికన్నా బీజేపీ పరిస్థితి మరింత దిగజారే సూచనలే జనాభిప్రాయంగా వ్యక్తమయ్యాయి. ఇంకా ఎన్నికల ప్రకటన వెలువడని తాజా పరిస్థితుల్లో ప్రజాక్షేత్రంలో జనాభిప్రాయం ఎలా ఉంది? అని జరిపిన 'పీపుల్స్ పల్స్' సర్వేలో వెల్లడయిన అంశాలు రాజకీయవర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 'సౌత్ ఫస్ట్' మీడియా సంస్థ సౌజన్యంతో ఈ ట్రాకర్ పోల్ సర్వేను నిర్వహించింది. ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత హర్యానాలో 'ప్రీపోల్ సర్వే'కూడా పీపుల్స్ పల్స్ జరుపనుంది.

## సాయి హర్ష మీద మరిన్ని ఆరోపణలు

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 5:

సోషల్ మీడియా ద్వారా గాని సినిమాల ద్వారా గాని ఫేమస్ అవుతున్నారు. అయితే వాళ్ళు ఫేమస్ అయి మంచి పొజిషన్ కి వచ్చిన వెంటనే చాలా రకాల కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా లేడీస్ ని ఇబ్బంది పెడుతున్నారంటు చాలా మంది సెలబ్రిటీల మీద పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అవుతున్నాయి. ఇక రీసెంట్ గా జానీ మాస్టర్ తన అసిస్టెంట్ ని శారీరకంగా వేధించాడంటూ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసింది. ఇక ప్రముఖ యూట్యూబర్ అయిన హర్ష సాయి కూడా ఒక అమ్మాయి ని వాడుకున్నాడు అంటూ ఆ అమ్మాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం ఇప్పుడు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది...తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలా మంది కొత్త నటులు వాళ్ల ప్రతిభను చూపించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇక ఇలాంటి సందర్భంలోనే మరి కొంతమంది నటులు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఇప్పుడిప్పుడే తమను తాము ప్రూవ్ చేసుకోవాలని ఇక ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఇక ఇప్పటివరకు చాలామంది నటులు, నటీమణులు ఇండస్ట్రీ మీద ఉన్న ఇంట్రెస్ట్ తో ఇక్కడికి వచ్చి వరుస సినిమాలు చేస్తున్నారు... ఇక ఇదిలా ఉంటే ప్రముఖ యూట్యూబర్ గా పేరు గాంచిన హర్ష సాయి గురించి మనందరికి తెలిసిందే. ఇక రీసెంట్ గా ఈయన ఒక అమ్మాయిని లైంగికంగా వేధిస్తున్నాడు అని ఆమె హర్ష సాయి పైన పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసింది. ఇక ప్రస్తుతం ఆమెను హర్ష స్థాయి అనుచరులు సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన పదజాలంతో చాలా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఆమె సైబరాబాద్ క్రైమ్ లో తెలియజేసింది. ఇక అలాగే తనను ఇబ్బంది పెడుతున్న కొంతమంది వ్యక్తుల యొక్క స్క్రీన్ షాట్లని పోలీసులకు సబ్మిట్ చేస్తూ వాళ్ల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని కోరింది. ఇక దీనికంతటికీ హర్ష సాయి కారణమని ఆయన వెనుక నుండి అందర్ని ఉసిగొలిపి తనని ఇబ్బంది పెట్టేలా చేస్తున్నాడు అంటూ ఆమె ఆ ఫిర్యాదులో తెలియజేసింది ఇప్పుడు హర్ష సాయి మీద వస్తున్న ఆరోపణలు నిజమా కాదా అనేది తెలియాలంటే మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే. ఇక మొత్తానికైతే ఆయన చాలా రోజుల పాటు యూట్యూబర్ గా చాలా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు.అయినప్పటికీ ఆయన మీద ప్రతి ఒక్కరికి చాలా ఇంట్రెస్ట్ అయితే కలిగింది. దీంతో ఆయన 'మెగా లో డాన్' అనే ఒక సినిమాని కూడా తన స్వీయ దర్శకత్వంలో చేయడానికి సిద్ధమయ్యాడు. ఇక దానికి సంబంధించిన ఒక చిన్న టీజర్ ని కూడా రిలీజ్ చేసిన విషయం మనకు తెలిసిందే. ఇక అప్పటినుంచి ఇప్పటివరకు ఆ సినిమాకు సంబంధించిన ప్రస్తావన ఏది బయటికి రాకపోయినప్పటికీ కొంతమంది అమ్మాయిలు మాత్రం హర్ష సాయి తమను శారీరకంగా వేధిస్తున్నాడు అనే ఆరోపణలైతే వస్తున్నాయి.ఇక అందులో ఒక అమ్మాయి ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం వల్ల హర్ష సాయి మరొకసారి వార్తల్లో నిలవాల్సిన పరిస్థితి అయితే ఏర్పడింది. ఇక మొత్తానికైతే ఆయన చేసే సినిమా మీద ప్రతి ప్రేక్షకుడు అటెన్షన్ తో ఉన్నప్పటికీ మధ్యలో ఇలాంటివి జరగడం వల్ల ఆయన మీద ఉన్న ఇంప్రెషన్ అయితే పోతుంది. మరి ఈ కేసులో ఆయన తప్పేమీ లేదని నిరూపించుకుంటాడా లేదంటే మిస్టేక్ చేశానని ఒప్పుకుంటాడా అనేది తెలియాల్సిన అవసరం అయితే ఉంది..





# జోరుగా అక్రమ నిర్మాణాలు

- చోద్యం చూస్తున్న అధికారులు..
- నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్న వైనం


**జయభేరి, మేడ్చల్ :**

పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతూ ఎవరూ చూడటం లేదు అనుకుంటుంది. అక్రమ నిర్మాణాల విషయంలో అచ్చం అలాగే ఉంది గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధికారుల పనితీరు చూస్తుంటే, మున్సిపాలిటీ పరిధిలో అక్రమాలను ఉపేక్షించబోమని అధికారులు చెబుతున్నా అవి ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉండగా నిత్యం ఏదో ఒకచోట అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఒకరు జి+ రెండు అంతస్తులు అనుమతులతో జి+ మూడు లేదా నాలుగు అంతస్తుల భవనాలు నిర్మాణాలు చేస్తుంటే మరొకరు రేషిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేస్తున్నారు. మరికొందరు అయితే వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ లేకుండానే నిర్మాణాలు చేస్తున్నారు. ఇలా నిత్యం మున్సిపాలిటీ పరిధిలో ఏదోఒక చోట ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ మున్సిపల్ ఖజానాకు భారీగా నష్టాన్ని కలిగిస్తున్నారు. ఇంతలా అక్రమాలు జరుగుతున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. తాజాగా మున్సిపాలిటీలో కొంపల్లి నుండి గుండ్లపోచంపల్లి వచ్చే ప్రధాన రోడ్డుకు అనుకోని ఓ షెడ్ నిర్మాణం జరుగుతుంది. దీనికి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలను నిర్మూలన కోసం హైడ్రా తీసుకువచ్చి అక్రమార్కులకు చెమటలు పట్టిస్తుంటే గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అధికారులు దానికి భిన్నంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి.



### టౌన్ ప్లానింగ్ విభాగం ఎక్కడ..?

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాల్సిన నిర్మాణాలు ప్లానింగ్ లో అనుమతులు పొందిన దానికి భిన్నంగా జరుగుతున్నాయి. భావన నిర్మాణం అనుమతులు డాక్యుమెంట్ లో ఒకలా ఉంటే నిర్మాణలు మరోలా జరుతుతున్నాయి. దింతో పన్నుల రూపంలో మున్సిపాలిటీకి రావాల్సిన ఖజానాకు భారీగా గండీ ఏర్పడుతుంది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి గతకొంత కాలంగా పూర్తి స్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడంతో అక్రమ నిర్మాణాల విషయంలో కొంతమంది ఆడింది ఆటగా తయారైంది. అక్రమ నిర్మాణాలు అరికట్టాల్సిన అధికారులు తూతుమంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అవుతున్నారు.



## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు


- మధుర మీనాక్షి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**జయభేరి, అక్టోబర్ 5:**

మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రీ మహాక్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్వీ ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారిని మధురమీనాక్షి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారిని దర్శించుకోవడానికి మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని రోజుకొక రూపంలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## హకీంపేటలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన తుంకుంట మున్సిపల్ చైర్మన్



**జయభేరి, అక్టోబర్ 5:**

మేడ్చల్ జిల్లా హకీం పేటలో దుర్గా మాత నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా ఈ వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనయుడు మాధవరం సందీప్ రావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా తుంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం సందీప్ రావు,తుంకుంట మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు రాజు యాదవ్, సురేష్,ఉమ్మడి శామీర్ పేట్ మండల మాజీ ఎంపిపి బి. శేఖర్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, కమిటి సభ్యులు కృష్ణ, శ్రీను, రాజు యాదవ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

## వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్" షోరూం లాంచింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని మలబార్ గోల్డ్ & డైమాండ్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళలు, మలబార్ షో రూం యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.






# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- గుండ్లపోచంపల్లిలో రూ.7 కోట్ల 73 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం
- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తామని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.7 కోట్ల 73 లక్షలతో పలు అభివృద్ధి పనులను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో దాదాపు రూ.7 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకోవడం ఆనందంగా ఉందని, మేడ్చల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలను, గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దామని మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 15 వార్డులో ప్రతి వార్డు అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.4 కోట్ల పైగా నిధులు ఖర్చు చేశామని, కౌన్సిలర్లు ఏపార్టీలో ఉన్న రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గం పని చేసిందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని గెలిచక ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని మల్లారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ మంచి నాయకుడని ఆయన మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్, చైర్పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు అమరం సరస్వతీ, సాయిపేట శ్రీనివాస్, అమరం జైపాల్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్, అమరం హేమంత్ రెడ్డి, భేరి బాలరాజు, చింత పెంటయ్య, వీణ సురేందర్ గౌడ్, రజిత వెంకటేష్, కో అప్షన్ సభ్యులు దేవేందర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, భాజపా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





### కొత్తగా అభివృద్ధి చెందుతున్న నగరం

### మల్కాజిగిరి: ఎంపీ ఈటల

కొత్తగా అభివృద్ధి చెందుతున్న నగరం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం అని ఇక్కడ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించిన తక్కువే అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం నుండి సీఎస్ఆర్ నిధుల మంజూరుకు కృషి చేస్తామని ఈటల హామీ ఇచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి అందరితో కలిసి కట్టుగా మని చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



## బాక్స్ క్రికెట్ టోర్నమెంట్

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ లో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుముల అజయ్ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ.. యువత క్రీడలలో పాల్గొని శారీరక, మానసిక ఉత్సాహాలను పెంపొందించుకోవాలని, అలాగే బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ యువ నాయకులు చిలుముల అజయ్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటస్వామి జయంతి వేడుకలు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో జి. వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మేయర్ అమర్ సింగ్ జి. వెంకటస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. మేయర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి 'కాకా'గా పేరొందిన జి. వెంకటస్వామి అని కొనియాడారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా పనిచేసి బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడి సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి చెరగని ముద్ర వేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కమీషనర్ త్రిలేశ్వర్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు

- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ యందు ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ అమ్మవారి పూజలో అనురాధ హరిందర్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సాయి నగర్ కాలనీ అశోషియేషన్ ఉత్సవ కమిటీ సభ్యులకు 40 కుర్చీలు, రెండు టెబుల్స్ అందించారు. పూజ తదనంతరం అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీల అధ్యక్షకార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్దలు, అందరూ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.




ఘట్కేసర్ మున్సిపల్ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత జాతీయ కాంగ్రెసు పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు గడ్డం వెంకటస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కమిషనర్ సాబేర్ ఆలీ, 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత, 6వ వార్డు కౌన్సిలర్ నస్రీన్ సుల్తానా, 7వ వార్డు కౌన్సిలర్ నాగాజ్యోతి మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

**జయభేరి, ఘట్కేసర్**

## అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుజాతమ్మ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన టీచర్లు మరియు ఆయనకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, సమ్మె కాలపు 24 రోజుల వేతనం చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో 18 వేల రూపాయలు జీతం ప్రతి నెల మొదటి వారంలో చెల్లించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు మరియు ఆయా లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

# కేసీఆర్ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి కూలుస్తుండు..

» సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు ఎన్సీ సంతోష్

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 05 :



కెసిఆర్ నిర్మిస్తే రేవంత్ రెడ్డి కూల్చుకుంటు పోతుందని సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ తెలిపారు.మూసి రివర్ వికారాబాద్ జిల్లాల్లో మొదలై నల్గొండ వరకు ఉంటుందని ఈ మధ్యలో హైదరాబాద్ సికింద్రాబాద్ నివాసితుల డ్రైనేజీ చాలా వరకు మూసిలోకి వెళ్తుంది అని అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సందర్భాలలో KCR 80,000 ఎనభై వేల పుస్తకాలు చదివిండు అన్నారు. వీరిద్దరి పనితనం గురించి తెలియజేస్తూ కెసిఆర్ మూసి నదిపై 32 ఎస్టిపి లను నిర్మించిండు అని సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ డ్రైనేజీ వాటర్ ని మంచినీటిగా మార్చే ప్రక్రియ బెస్ట్ ఎస్టిపి కేటగిరీలో 2022 సంవత్సరంలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ శేఖవత్ చేతుల మీదుగా అవార్డు కూడా అందుకోవడం జరిగిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ద్వారా మురికి వాటర్ ని డైరెక్టుగా మూసి లోకి పోకుండా ఎస్టిపి లోకి మళ్లించాలని డిమాండ్ చేశారు.
మల్లన్నసాగర్ కొండచమ్మ సాగర్ ని నిర్మించి 365 రోజులు గోదావరి నీళ్లు మనకు హైదరాబాద్ కి త్రాగు కోసం మూసి లో ప్రవహించే విధంగా కెసిఆర్ ఏర్పాటు చేశారన్నారు .రేవంత్ రెడ్డి ఎస్టిపి ల గురించి ఆలోచనే లేకుండా ఇండ్ల నిర్మాణాలు కుల్చేయడం మొదలు పెట్టాడు.
ముసి సుందరీకరణకు 1,50,000,00,0000/ లక్ష యాభై వేల కోట్ల రూపాయలు ఎందుకు అవసరమో ఇంత వరకు డిపిఆర్ డిటైల్డ్ ప్లానింగ్ రిపోర్ట్ లేదు గోదావరి నీళ్లు మూసిలోకి తీసుకొని వస్తా అన్నారు. మల్లన్నసాగర్ కాళేశ్వరం పనికి రావు అని ప్రాజెక్ట్ కూలిపోయింది అంటాడు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉపయోగించకుండా గోదావరి నీళ్లు మూసి లోకి తీసుకొని రాగాలుగుతుందా అని ప్రశ్నించాడు?..ఎఫ్టిఎల్ బఫర్ జోన్స్ అని చెప్పి ఇప్పటివరకు కూడా FTL ని పరిధి పై విధివిధానాలు లేకపోవడం పైగా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వారు అనుకున్న కొన్ని నిర్మాణాలు మాత్రమే కూల్చడం ఇప్పటికిప్పుడు మూసి ప్రక్షాళన చేయకపోతే హైదరాబాద్ లో నివసిస్తున్న ప్రజలు అందరు కొట్టుకొని పోతారు అన్నంతల హడావిడి చేస్తూ మిగతా హామీలు పెన్షన్స్ రైతు భరోసా మహాలక్ష్మి నిరుద్యోగ భృతి గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అస్పత్రిల్లో కనీస మందులు గురుకులాల్లో నాణ్యమైన ఆహారం బ్రతుకమ్మ చీరలు దొడ్డు బియ్యనికి బోనస్ పంటలకు కనీస మద్దతు నాణ్యమైన కరెంటు ఉత్పత్తి గ్రామ పంచాయితీలకు మున్సిపాలిటీలకు సరిపోయే నిధులు ఇలా అన్ని హామీలు పక్కన బెట్టడం.KCR నిర్మిస్తాడు రేవంత్ కూలుస్తాడు అని ప్రజలకు ఇబ్బంది లేకుండా మూసి ప్రక్షాళన చేపట్టాలని ఇచ్చిన హామీలపై కూడా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని తెలియజేశారు.



## మృతుడి కుటుంబానికి అండగా అనంతుల ప్రశాంత్

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 05 :

కొండపాక మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త శ్రీరామ్ మహేష్ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న అనంతుల ప్రశాంత్ మృతుడి కుటుంబానికి 10000/ ఆర్థిక సహాయం స్థానిక నాయకులచే అందించారు. కుటుంబానికి భవిష్యత్తులో అండదండలుగా ఉంటామని ధీమా వ్యక్తం చేశారు.

## మార్కెట్ చైర్మన్ ప్రమాణ స్వీకరం



జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 05 :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరులు ,తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు)మార్కెట్ చైర్ పర్సన్ గా శనివారం ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో చిలుక మధుసూదన్ రెడ్డి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తో శుభాకంక్షలు తెలిపిన సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిట్ల రాజు,నందకుమార్, అర్జున్ శే ఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌండ్ సిస్టం ఆపరేటర్, మండప నిర్వాహకులతో సీఐ శ్రీనాథ్ సమావేశం

» సౌండ్ సిస్టం ఆపరేటర్లు ఖచ్చితంగా లైసెన్స్ తీసుకోవాలి




జయభేరి, అక్టోబర్ 5:

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గామాత మండప నిర్వాహకులతో సౌండ్ సిస్టం నిర్వాహకులతో పోలీసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ.. దుర్గామాత నవరాత్రుల సందర్భంగా రాత్రివేళల్లో సౌండ్ సిస్టమ్ ను పరిమితంగా ఉపయోగించాలని సూచించారు. ప్రతి సౌండ్ సిస్టం ఆపరేటర్ తన బిజినెస్ లైసెన్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండపం నిర్వాహకులు పేట్ బషీరబాద్ ఏసీపీ వద్ద సౌండ్ స్పీకర్ ల అనుమతి తీసుకోవాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా శాంతియుతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కలెక్టరేట్ వద్ద బతుకమ్మ సంబరాలు

» సంబరాల్లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ



జయభేరి, అక్టోబర్ 5:

ఆడపడుచులంత కలిసి సందడి చేసే పండగ బతుకమ్మ పండగ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించారు. రెవెన్యూ, వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాలలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ పాల్గొని మహిళలతో కలిసి ఆడి పాడారు. బతుకమ్మ ఆట పాటలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా మారుమ్రోగింది.

## మైనంపల్లి హన్మంతరావు ను విమర్శించే స్థాయి ప్రతాప్ రెడ్డికి లేదు

» రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టి ఖనుమరుగవడం ఖాయం - ప్రవీణ్ కుమార్ గుప్త

జయభేరి, అక్టోబర్ 5:



బిఆర్ ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని తిగుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా అన్నారు. శనివారం ఆయన జగదేవపూర్ లో మీడియాతో మాట్లాడారు. పూటకో పార్టీ మార్చే ప్రతాప్ రెడ్డి మైనంపల్లి హన్మంతరావును విమర్శించే స్థాయి కాదని చెప్పారు. మైనంపల్లి హన్మంతరావు ప్రజల పక్షాన ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ప్రజా నేతగా పేరు ప్రతిష్ఠ గుర్తింపు పొందిన మైనంపల్లి హన్మంతరావుపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రతాప్ రెడ్డి ఇప్పటి వరకు ప్రజల ఓట్లతో గెలిచిన దాఖలాలు లేవని, అలాంటి ప్రతాప్ రెడ్డి ఓట్లతో ప్రజాప్రతినిధిగా పనిచేసిన మైనంపల్లి హన్మంతరావును విమర్శించడం సరైంది కాదన్నారు. ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఓటమి కావడం ఖాయమని ఎద్దేవా చేశారు. జిల్లాలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసుకురావడానికి మైనంపల్లి హన్మంతరావు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో జిల్లాలో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల ర్యాలీ

» గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 05 :




భవిష్యత్తుతరాల మనుగడ కోసం వన్యప్రాణులు, జంతువులు, వృక్షాల సంరక్షణ లక్ష్యంగా పనిచేయాలని, అంతరించిపోతున్న వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యంగా జాతీయ వన్యప్రాణుల సంరక్షణ వారం నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్ పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో కలిసి 70వ జాతీయ వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ ముఖ్యంగా జంతుజాలం, వృక్ష జాలం సంరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రాథమిక దశ నుండే విద్యార్థులను చైతన్యం చేయడం వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జీవవైవిద్యంలో భాగమైన మన దేశంలో జంతువులు, వన్య ప్రాణులు, వృక్షాలకు ముప్పు వాటిల్లుతున్న దృష్ట్యా ప్రభుత్వం వాటి సంరక్షణకు కఠిన చర్యలు చేపడుతుందని చెప్పారు. వాటికి నష్టం జరిగితే దీర్ఘకాలం పాటు మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని, ప్రకృతి సమతుల్యతలో జంతువులు ఎంతో ముఖ్యమని అన్నారు. పర్యావరణ వ్యవస్థ ప్రమాదంలో పడకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండే వాటి సంరక్షణకు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రత్యేక బోర్డులు సైతం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.అడవులను కాపాడాలని, వన్యప్రాణులు, జంతువులను సంరక్షించాలని, వాటిని వేటాడడం చట్టరీత్యా నేరమని అన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కొరకు పరిశీలన

» సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 05 :



గజ్వేల్ పట్టణంలోని 17 వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ల కొరకు అధికారులు నిర్వహిస్తున్న కుటుంబ వివరాల నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి సిఎంఓ జాయింట్ సెక్రటరి సంగీత సత్యనారాయణ(ఐఏఎస్) క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎంఓ జాయింట్ సెక్రటరి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ఇంప్లిమెంటేషన్ చేయడానికి అర్బన్, రూరల్ లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి కుటుంబ వివరాలను అత్యంత పారదర్శకంగా ఏ ఒక్క ఇంటిని కూడా మరిచిపోకుండా సర్వే జరపాలని సూచించారు.
ఈ వివరాల కోసం కుటుంబాలకు వెళ్ళినప్పుడు కుటుంబంలోని అందరి వివరాలు కరెక్ట్ గా ఉన్నాయో చుసుకుని ఒకవేళ కుటుంబంలో సభ్యులను చేర్చడం కానీ తీసివేయడం కాని జరిగితే వారి వివరాలను సపరేటు రాయడంతో పాటు మహిళను కుటుంబ పెద్దగా డిజిటల్ కార్డు మంజూరు చెయ్యడం జరుగుతుంది.ఈ మొత్తం సర్వే అక్టోబర్ 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు 5 రోజులలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో దాదాపు 80 శాతంపైగా సర్వే పూర్తయినట్టు మిగతాది త్వరగా పూర్తిచేసి సర్వే రిపోర్ట్ ను పై స్థాయిలోకి పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బన్సీ లాల్, మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్లు, సర్వే సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## మహిళా వృద్ధుల ఆశ్రమంనకు మైక్ సెట్ అందజేత

» కుమారుడి జ్ఞాపకార్థం మహిళా వృద్ధుల ఆశ్రమంనకు మైక్ సెట్ అందజేత

జయభేరి, దేవరకొండ :




దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంనకు శ్రీమతి పదమటి శాంతకుమారి పెన్షనర్స్ సంఘం ఉపాధ్యక్షురాలు తన కుమారుడు కీ. శే. జావిద్ హుస్సేన్ పుట్టినరోజు జ్ఞాపకార్థం మైక్ సెట్ ఆశ్రమం అధ్యక్షురాలు శ్రీమతి మాదిరెడ్డి సంధ్యారెడ్డి కి అందజేసి, వృద్ధ మాతలకు పాలు పండ్లు అందజేసినారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహా, కోశాధికారి పంగునూరు లింగయ్య లు నాకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు. కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ శాంత కుమారి తన కుమారుడు, భర్త జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం బీదలకు, ఆశ్రమములకు అవసరాలు తెలుసుకొని సహాయం అందజేయడం వారి దానగుణముకు నిదర్శనం అన్నారు ప్రతి ఒక్కరూ దానం చేయడంలో ముందుండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం బాధ్యులు, ఆశ్రమం కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చదువుల తల్లి క్షేత్రంలో లలిత త్రిపుర దేవి

» శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 05 :

చదువుల తల్లి వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం భక్తుల కొంగు బంగారమై విలసిల్లుతోంది. శరన్నవరాత్ర మహోత్సవ పర్వదిన సందర్భంగా శనివారం అమ్మవారు భక్తులకు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున గణపతి పూజ, పుణ్యహవాచనము, మహాభిషేకము, కలశ స్థాపన, చతుషష్టుప్రచార పూజలు, మూలమంత్ర హవనము, చండీ హోమము తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో శంభూగిరి కొండలు అమ్మవారి నామస్మరణతో మార్మోగగా, ఆలయాల సముదాయం భక్తులతో కిటకిటలాడింది. అలాగే ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేయగా, భక్తులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయ సముదాయాన్ని దర్శించుకున్న భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## భార్యతో గొడవపడి.. ఇంట్లో నుంచి వెళ్ళిపోయి



జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 05 :

గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలపిన వివరాల ప్రకారం గురువారం నాచారం గ్రామానికి చెందిన తిప్పబోయిన సత్యనారాయణ (33) తండ్రి రాములు తన బార్య తో గొడవ పడడం వల్ల ఇంట్లో నుండి వెళ్ళిపోయి తిరిగిరాలేదు.బందువుల ఇళ్ళలో మరియు చుట్టూ ప్రక్కల ఎక్కడ వెతికినా అతని ఆచూకీ లభించ లేదు. ఈ విషయం పై తల్లి ఎల్లమ్మ ఇచ్చిన పిర్యాదు పై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు.

# భారీ స్కెచ్ తో ఢిల్లీకి చంద్రబాబు

జయభేరి, విజయవాడ, అక్టోబరు 5:




కేంద్రంలో ఈసారి చంద్రబాబు పాత్ర పెరిగింది. గత ఐదేళ్లుగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో అధికారానికి దూరం కాగా.. కేంద్రంలో కూడా పరపతి తగ్గింది. అటు బిజెపి అగ్రనేతలు పట్టించుకోలేదు. వారిని కాదని ఇతర జాతీయ పార్టీలతో సంబంధాలు ఏర్పరచుకోలేదు చంద్రబాబు. అయితే ఈ ఎన్నికల్లో అనూహ్యంగా చంద్రబాబు ఇమేజ్ పెరిగింది. రాష్ట్రంలో ఒంటరిగానే టిడిపి 134 అసెంబ్లీ స్థానాలను సాధించింది. కూటమిపరంగా 164 సీట్లతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ సొంతంగా 16 ఎంపీ సీట్లలో గెలిచింది. కూటమిపరంగా 21 సీట్లతో సత్తా చాటింది. అయితే గత రెండుసార్లు కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ సొంతంగానే అధికారంలోకి రాగలిగింది. కానీ ఈసారి మెజారిటీకి అల్లంతా దూరంలో నిలిచిపోయింది బిజెపి బలం. సరిగ్గా అటువంటి సమయంలోనే నేనున్నాను అంటూ చంద్రబాబు ఎన్డీఏ ఊపిరిలూదారు.మూడోసారి ఎన్డీఏ సుస్థిరతకు చంద్రబాబు అవసరం అనివార్యంగా మారింది. దీంతో చంద్రబాబు ఇమేజ్ అమాంతం పెరిగింది. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి చేరింది. టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామ్యం అయ్యింది. అయితే చంద్రబాబు ఇక్కడే ఒక ఎత్తుగడ వేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ కేంద్రం సాయాన్ని పొందేలా పక్కాగా ప్లాన్ చేశారు. అందులో భాగంగానేఅమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం దొరికింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం నిధుల కేటాయింపు జరిగింది. ఈ ఐదేళ్లపాటు ఇలానే సాఫీగా వెళ్లిపోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. వీలైనంత వరకు భారీగా కేంద్రం నుంచి నిధులు సమీకరణ చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్న ప్రతిసారి రాష్ట్రానికి ఏదో ఒక ప్రయోజనందక్కుతూ వస్తోంది.ఈ తరుణంలో ఈ నెల ఏడున చంద్రబాబు ఢిల్లీ వెళ్ళనున్నారు. దీంతో కేంద్ర సాయంపై ఇప్పుడే చర్చ ప్రారంభం అయ్యింది.చంద్రబాబు రెండు రోజులు పాటు ఢిల్లీలో ఉండనున్నారు. ఈనెల 7న ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. 8వ తేదీ సాయంత్రం తిరిగి అమరావతికి వస్తారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా విశాఖ ఉక్కు పై కేంద్ర ఆర్థిక, ఉక్కు శాఖల మంత్రుల ఆధ్వర్యంలో జరిగే కీలక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో భేటీ అవుతారని తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఏపీకి రావలసిన కీలక ప్రాజెక్టులతోపాటు అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం పై వారితో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను చంద్రబాబు కలిసి చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విశాఖ రైల్వే జోన్ తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రం ఆమోద ముద్ర వేసిన విషయం విధితమే. విశాఖ రైల్వే జోన్ భూమి పూజ ముహూర్తం పై రైల్వే శాఖ మంత్రి తో చర్చించబోతున్నట్లు సమాచారం. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు, పోలవరం అంశం పైన చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి వరద సాయంతో పాటు ఇతర కేంద్ర ప్రాజెక్టులు, ఏపీకి సంబంధించిన ముఖ్య అంశాలపై కేంద్ర పెద్దలతో సీఎం చర్చిస్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# వాసవి మాత శ్రావణ మంగళ గౌరీ అలంకారం




జయభేరి, దేవరకొండ :

దేవరకొండ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా 3వ రోజు వాసవి మాత శ్రావణ మంగళ గౌరీ అలంకారంతోను రాజేశ్వరి మాత కామేశ్వరి అలంకారంతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చినారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతం108 మంది వాసవి మహిళలచే పసుపు కొమ్ముల పూజ నిర్వహించారు సహస్ర కుంకుమార్చన తీర్థప్రసాద వినియోగం అన్న ప్రసాదం కార్యక్రమం ఆలయ కమిటీ వారు నిర్వహించారు అనంతరం రివ్యఅంజలి చిన్నారితో ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి జనార్ధన్ కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు నీలా బుచ్చయ్య కార్యదర్శి కర్ణాటి గోవర్ధన్ గుద్దేటి సత్యం పంగునూరు శ్రీనివాసులు కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ ఉరుకొండ సంతోష్ ఇడుకల పుల్లయ్య అతుకూరి ఆంజనేయులు వాసవి క్లబ్ అధ్యక్షులు నీల భిక్షమయ్య వాసవి మహిళా సభ్యులు బెజవాడ మల్లేశ్వరి గార్లపాటి రజిని నీలా స్వప్న సముద్రాల విజయలక్ష్మి కుంచకూరి సంధ్య చేదెళ్ల శ్రీదేవి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొణుకునూరు విజయ కార్యదర్శి మంచికంటి పద్మ కోశాధికారి కుంచకూరి శిరీష తదితరులు పాల్గొన్నారు.



# పథకాలు సరే.. ఆ రెండింటి సంగతేంటీ..?


జయభేరి, గుంటూరు, అక్టోబరు 5:




ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తోంది. జూన్ 12న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది. అటు తరువాత మంత్రులు కొలువుదీరారు. ఈ ఎన్నికల్లో చాలావరకు హామీలు ఇచ్చారు చంద్రబాబు. అందుకు తగ్గట్టుగానే కీలక ఐదు హామీలకు సంబంధించి ఫైళ్లపై సంతకాలు చేశారు. మూడు వేల రూపాయలు ఉన్న పింఛన్ మొత్తాన్ని నాలుగు వేలకు పెంచారు. ముందుగానే హామీ ఇచ్చినట్టు ఏప్రిల్ నెల నుంచి బకాయిలు అందించారు. అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసేందుకు యోచిస్తున్నారు. అయితే కీలకమైన అన్నదాత సుఖీభవ, అమ్మఒడి వంటి పథకాలు ప్రారంభానికి నోచుకోలేదు. ఎప్పుడు అమలు చేస్తారో కూడా తెలియడం లేదు. కనీసం దాని గురించి సన్నాహాలు కూడా లేవు. ఈ ఏడాది జూన్ లో కూటమి అధికారంలోకి వచ్చింది. అదే నెలలో విద్యా సంవత్సరం ప్రారంభమైంది. జూలైలో ఖరీఫ్ మొదలైంది. కానీ పిల్లల చదువుకు సాయం లేదు. ఇటు అన్నదాత సుఖీభవ కింద రైతులకు సాయం అందించలేదు. అసలు ఈ ఆర్థిక సంవత్సరానికి అందించే ఉద్దేశం ఉందా? లేదా? అన్నది తెలియాలి. మంత్రులు మాత్రం అడపాదడపా ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై ప్రజల నుంచి విమర్శలు ప్రారంభమవుతున్నాయి.ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణమవుతున్నాయి ఈ పరిణామాలు 2019లో జగన్ అధికారంలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో నవరత్నాలు కింద హామీలు ఇచ్చారు. అందులో ఒకటి అమ్మ ఒడి. ఇలా అధికారంలోకి వచ్చారో లేదో.. తొలి ఏడాది అమ్మ ఒడి అమలు చేశారు. ప్రతి కుటుంబంలో చదువుకుంటున్న పిల్లల్లో ఒకరికి అమ్మ ఒడిని వర్తింపజేశారు. తొలి ఏడాది 15 వేల రూపాయలు అందించారు. అందులో 1000 రూపాయలు ను పాఠశాల నిర్వహణకు గాను కోత విధించారు. అటు తరువాత వరుసగా మూడేళ్ల పాటు అమ్మ ఒడిని అమలు చేయగలిగారు. అయితే ఈసారి 13000 లబ్ధిదారుల ఖాతాలో.. రెండు వేల రూపాయలను మాత్రం పాఠశాల నిర్వహణ ఖర్చులకు గాను తీసుకున్నారు. అయితే తాను అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకు సాయం చేస్తానని చంద్రబాబు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటుతున్నా ఇంతవరకు అమలు చేయలేదు.అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా పేరును మార్చారు. అన్నదాత సుఖీభవ గా మార్చి దాని వెబ్సైట్ను సైతం మార్చేశారు. దీంతో ఈ ఖరీఫ్ నుంచే అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20,000 అందుతుందని ఆశించారు. కానీ ఖరీఫ్ దాటిపోతోంది. ఇంతవరకు అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టూ లేదు. కనీసం సన్నాహాలు కూడా చేయలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వంతో పని లేకుండా కేంద్రం పిఎం కిసాన్ సామాన్ నిధిని కొనసాగిస్తుంది. రేపు రైతుల ఖాతాలో కేంద్ర సాయం కింద రెండు వేల రూపాయలు జమ కానుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇస్తామన్న నగదు సాయం మాత్రం అందకుండా పోతుంది. దీనిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అన్నింటికీ మించి ఈ రెండు పథకాలు కీలకంగా ఉన్నాయి. ప్రజల్లో మాత్రం ఆ స్థాయిలో సంతృప్తి కనిపించడం లేదు. మిగతా పథకాల పేరు చెప్పి కాలం గడిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# సీఐడీకి జెత్వానీ కేసు

జయభేరి, విజయవాడ, అక్టోబరు 5:






ఏపీలో వివాదంగా మారిన ఓ హీరోయిన్ కేసు ఇప్పుడు చేతికి వెళ్లబోతుందట. ఇప్పటికే బెయిల్ కోసం ఫైట్ చేస్తున్న ఆ ఆఫీసర్లకు..సీఐడీ గుబులు వెంటాడుతోందట. ఆ నటి కేసులో కొత్త కొత్త ట్విస్ట్ లు ఉంటాయా.? ఇంకొందరు ఐపీఎస్ ఆఫీసర్స్ మెడకు చుట్టుకోబోతోందా.? పవర్ లో ఉన్నప్పుడు ఏం చేసినా నడుస్తుంది. అనుకున్నోడి మీద కేసు పెట్టొచ్చు. తప్పు చేయనోన్ని కూడా ఇరకాటంలో పడేయొచ్చు. పర్మిషన్లు, చట్టాలు ఇవేవి అడ్డురావు. అందుకే అధికారం ఇచ్చే కిక్కే వేరు. అలాగని సమయం కలసి రాకపోతే అరాచకానికి మూల్యం చెల్లించుకోక కూడా తప్పదు. పవర్ చేతిలో ఉన్నప్పుడు ఏది పడితే అది చేశారు. ప్రభుత్వం మారింది. పాపాల చిట్ట బయటపడుతుంది. ఒకటా రెండా..స్యాండ్, మైన్, వైన్.. చెప్పుకుంటూ పోతే పెద్ద కథే ఉంది. అంతేకాదు ఓ హీరోయిన్ కేసు కూడా కొందరు అధికారుల మెడకు చుట్టుకుంది. రేపోమాపో ముంబై నటి జత్వానీ కేసును సీఐడీకి ఇవ్వబోతున్నారట. దీంతో ఉన్న హెడెక్ చాలదని..ఇప్పుడు కొత్తలొల్లి వచ్చిపడబోతుందని పిసుక్కుంటున్నారట ఆ అధికారులు.మాకేం తెలియదని వాళ్లు..మీ వెనక ఉన్నదెవరో చెప్పాలని పోలీసులు దీంతో రోజురోజుకు కేసు జఠిలం అవుతుంది. ప్రస్తుత పరిస్థితి చూస్తే హీరోయిన్ కేసులో ఆ అధికారులకు ముప్పుతిప్పలు తప్పేలా లేవు.ముంబై నటి జెత్వానీ కేసు దర్యాప్తును సీఐడీకి ఇస్తూ రేపోమాపో ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందంటున్నాయి ప్రభుత్వం వర్గాలు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు సీనియర్ ఐపీఎస్ పిఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్ని సస్పెండ్ అయ్యారు. మరికొందరు పోలీసు అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే నలుగురు పోలీసులతో పాటు సీనియర్ ఐపీఎస్ అధికారులు, మరో న్యాయవాది బెయిల్ కోసం హైకోర్టుకెళ్లారు. అయితే ఇంకో సీనియర్ ఐపీఎస్ అధికారి పాత్ర ఉందన్న ఆరోపణలతో ఈ కేసును సీఐడీ కి అప్పగించేందుకు సర్కార్ కసరత్తులు చేస్తోంది.ముగ్గురు అధికారుల సస్పెన్షన్, వారి మీద నమోదైన కేసులు ఒక ఎత్తు అయితే.. ఇప్పుడు ఈ ఎపిసోడ్ లోకి మరో కొత్త కేరక్టర్ ఎంటరైందని అంటున్నారు. సీనియర్ ఐపీఎస్ ల మీద దర్యాప్తు జరుగుతున్న క్రమంలో మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి పేరు కూడా తెరపైకి రావడం సంచలనం అవుతోంది. జెత్వానీ కేసులో నేరుగా నాటి డీజీపీ పేరు లేకున్నా.. పరోక్షంగా ఆయన వ్యవహారశైలిపైనే అధికార వర్గాల్లో చర్చ జరుగుతోందట. డీజీపీగా, స్టేట్ పోలీస్ బాస్ గా ఈ కేసు విషయంలో ఏం జరుగుతోందో తెలిసి కూడా రాజేంద్రనాథ్ రెడ్డి ఆపలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎంక్వైరీ స్టార్ట్ అయితే..మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి నోటీసులు ఇస్తారని పోలీస్ డిపార్ట్ మెంట్ లో ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది. అంతేకాదు ఈ కేసులో సస్పెండ్ అయిన ఐపీఎస్ ఆఫీసర్లు పిఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా, విశాల్ గున్నిలపై గతంలో ఏమైనా ఆరోపణలు ఉన్నాయా..? అనే కోణంలో కూడా ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. అందరికంటే ఎక్కువగా పిఎస్సార్ ఆంజనేయులు మెడకు APPSC లో జరిగిన వ్యవహారాలు చుట్టుకోబోతున్నట్టు టాక్.గ్రూప్స్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు.. వాల్యూయేషన్ లో రకరకాల పద్ధతులను ఫాలో అయ్యారనే అభియోగాలను తెరమీదకు వస్తున్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి మరింత సమాచారం సేకరించడంతో పాటు.. అవసరమైన సాక్ష్యాలను కూడా సిద్ధం చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి రాష్ట్ర పోలీస్ వర్గాలు. ఇదే జరిగితే పిఎస్సార్ మరిన్ని కేసుల్లో ఇరుక్కోవడం ఖాయమని అంటున్నారు. ఇలా జెత్వానీ కేసు కొత్త పుంతలు తొక్కబోతోంది. ముందు ముందు ఇంకెన్ని ట్విస్ట్ లు ఉంటాయో, ఏయే మలుపులు తిరుగుతాయోనన్న ఉత్కంఠ పెరుగుతోంది.

# దేవి నవరాత్రులు అమ్మవారు మహావిష్ణువు అలంకారం

జయభేరి, కాళహస్తి:

శ్రీ వాయులింగేశ్వరస్వామి వెలసిన శ్రీకాళహస్తీశ్వర ఆలయం నందు దేవీ నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారిని మహావిష్ణువు అలంకారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి అలంకార మండపం నుండి అంజంజి గణపతి, బాల జ్ఞానాంబిక మహానంది సన్నిధానం తదుపరి ఆలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు వద్ద తీసుకొని వచ్చి విశేష పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని జ్ఞాన ప్రసూనాంభ సమేత వాయులింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి ఏఈఓ లోకేష్ రెడ్డి సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ.నాగభూషణం యాదవ్, మరియు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.




# వన్యప్రాణి వారోత్సవాలు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 70వ వన్యప్రాణి వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు బైక్ ర్యాలీ నిర్వహించి వన్యప్రాణులను రక్షించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వన్యప్రాణులు అడవుల రక్షణకు ఏ విధంగా దోహద పడతాయో వివరించారు. అలాగే వన్యప్రాణులను వేటాడడం నేరమని, వాటిని వేటాడితే చట్ట ప్రకారం శిక్షలు ఉంటాయని తెలిపారు. వన్యప్రాణులు అనుకోకుండా జనసంచారంలోకి వస్తే వాటిని వెంటాడకుండా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే వాటిని పట్టుకొని అడవుల్లో వదిలేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల కంబాలపల్లి రేంజ్ ఆఫీసర్ భాస్కర్, దేవరకొండ రేంజర్ సజావుద్దీన్ అష్మి, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుజాతమ్మ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన టీచర్లు మరియు ఆయనకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, సమ్మెకాలపు 24 రోజుల వేతనం చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో 18 వేల రూపాయలు జీతం ప్రతి నెల మొదటి వారంలో చెల్లించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు మరియు ఆయా లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.




# సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ దంపతుల కుమారుడు కొండ్రా సుజీత్ తాటికోల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించి,హోటల్ యజమాని సుజీత్ ని శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం హోటల్ యజమాని శ్రీశైలం యాదవ్, సుజీత్ ఎమ్మెల్యే ని శాలువాల తో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా బతుకమ్మ పండుగ



జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా బతుకమ్మ పండుగ జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళలు తీరొక్క పువ్వులను తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ పాటలతో డీజే పాటలతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి , వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కామిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు నర్రి దాన లక్ష్మీ, సామల శ్రీలత, అకిటీ శైలజ, మోటు పల్లి పోచమ్మ, సర్వీ సుద లక్ష్మి, అబ్బవతి సరితా, సురావి రవీందర్, చింతాల రాజశేఖర్, సింగి రెడ్డి సాయి రెడ్డి, గొంగాళ్ళ మహేష్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అకిటి బల్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్, నర్రి కాశయ్యా, అబ్బావతి స్వామి, మేనేజర్ అంజన్ రెడ్డి, AE మహిపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, మున్సిపల్ సిబ్బంది, మహిళలూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# దేవుడు రాసిన స్క్రిప్ట్

శ్రద్ధాదాస్, అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న చిత్రం 'త్రికాల'. 'స్క్రిప్ట్ ఆఫ్ గాడ్' ఉపశీర్షిక. మణి తెల్లగూటి దర్శకుడు. రాధికా శ్రీనివాస్ నిర్మాత. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను అగ్ర నిర్మాత దిల్‌రాజు ఆవిష్కరించారు. దర్శకుడు మాట్లాడుతూ 'హారర్ కథాంశమిది. కుమారి ఖండం అనే పురాణంలోని మూలకథను తీసుకొని ఆధునిక హంగులు మేళవించి ఈ సినిమాను తెరకెక్కించాం. శ్రద్ధాదాస్ పాత్ర ప్రధానాకార్షణగా నిలుస్తుంది. అబ్బురపరిచే గ్రాఫిక్స్‌తో సరికొత్త సినిమాటిక్ అనుభూతినందిస్తుంది' అన్నారు. తనికెళ్ల భరణి, ఆమని, అర్జున్ అంబటి, ఐశ్వర్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, దర్శకత్వం: మణి తెల్లగూటి.



# ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నా..

## సెట్స్‌లో ఏడ్చా

కెరీర్ ఆరంభంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని, అయినా పట్టుదలతో ఇండస్ట్రీలో నిలదొక్కుకున్నానని చెప్పింది త్రిప్తి డిమ్రి. 'యానిమల్' చిత్రం ద్వారా యూత్‌లో తిరుగులేని క్రేజ్‌ను సంపాదించుకున్న ఈ భామ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇటీవలే 'బ్యాడ్ న్యూజ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాటి రోజుల్ని గుర్తుచేసుకుంది. 'నాకు చదువుపై అంతగా ఆసక్తి ఉండేది కాదు. దాంతో మోడలింగ్ వైపు అడుగుపెట్టా. పేరెంట్స్ కూడా సినిమాల్లోకి వెళతానంటే అంగీకరించలేదు. ఇండస్ట్రీ కొచ్చిన తొలినాళ్లలో ఏ విషయం మీద అవగాహన ఉండేది కాదు. దాంతో నా సహచర నటీనటులతో సన్నివేశం గురించి చర్చిందేదాన్ని. ఒకానొక సమయంలో ఇండస్ట్రీకి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా? లేదా? అనే సందిగ్ధంలో పడ్డాను. 'లైలా మజ్ను' షూటింగ్ టైమ్‌లో సెట్స్‌లో ఏడ్చాను. వాళ్లు ఏం చెబుతున్నారో, ఆ భాష ఏమిటో అర్థమయ్యేది కాదు. దాంతో ఇంటికెళ్లి రాత్రిళ్లు డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. ఎలాగో నా ప్రారంభ కష్టాల నుంచి గట్టెక్కి విజయాలను దక్కించుకున్నా' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ మూడు సినిమాలతో బిజీగా ఉంది.





# తమిళ దర్శకుడి కథకు గ్రీన్‌సిగ్నల్?.. ఖుష్బూ నిర్మాత!

వంద సినిమాల మార్క్ అందుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టున్నారు రవితేజ. ప్రస్తుతం ఆయన 75వ సినిమా షూటింగ్ జరుగుతున్నది. సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకుడు. ఈ సినిమాకు 'దావత్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇదిలావుంటే.. ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే మరో సినిమాకు రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. తమిళ దర్శకుడు సి.సుందర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని సమాచారం. ఖుష్బూ నిర్మాతగా వ్యవహరిస్తారట. సుందర్.సి గత కొన్నేళ్లుగా ఈ సినిమా కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారట. ఎట్టకేలకు రవితేజ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కడానికి రెడీ అయ్యిందని సమాచారం. ఇది రవితేజ 76వ చిత్రంగా రానున్నదని తెలుస్తున్నది. హారర్, థ్రిల్లర్ కామెడీ కథలను తెరకెక్కించి వైవిధ్యమైన దర్శకుడిగా సుందర్.సి పేరు తెచ్చుకున్నారు. మరి రవితేజతో ఆయన చేయబోయే సినిమా ఏ జానరో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# పోక్సో కేసు ఎఫెక్ట్..

## జానీమాస్టర్‌కు జాతీయ పురస్కారం తాత్కాలిక నిలిపివేత

కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌కు ప్రకటించిన జాతీయ అవార్డును నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ తాత్కాలికంగా నిలిపివేసింది. 2022 ఏడాదికిగాను జాతీయ ఉత్తమ నృత్య దర్శకుడిగా జానీమాస్టర్ ఎంపికయ్యారు. ఈ నెల 8న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై లైంగికదాడికి పాల్పడినట్లు ఓ అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ ఆయనపై గత నెలలో నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదుచేసిన పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ నేపథ్యంలో జానీమాస్టర్‌కు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఇన్విటేషన్‌ను రద్దు చేస్తున్నట్లు సెల్ పేర్కొంది. అవార్డు ప్రోగ్రామ్‌కు వెళ్లేందుకు జానీమాస్టర్‌కు ఈ నెల 6 నుంచి 9 వరకు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆయన నేడు విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా, అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కుంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3 వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com